నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం 6 సెప్టెంబర్ 2023 www.navatelangana.com
1

మాడ పుష్పలతకి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో తెలుగు భాషా పండితురాలుగా పనిచేస్తున్న ప్రముఖ రచయిత్రి డా. మాడ పుష్పలత గారికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమును అందజేశారు. రాష్ట్ర మంత్రి వర్యులు డా. వి. శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ రవి గోగులోతు జిల్లా విద్యాధికారి రవీందర్ గార్ల చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాలేహా బేగం, ఇతర ఉపాధ్యాయులు , తపస్ ఉపాధ్యాయ సంఘం నేతలు హనుమంతరావు, బొల్లం సునీల్ కుమార్, పండిత పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు శ్రీరాములు, మహిళా సాహిత్య సంస్థ అధ్యక్ష కార్యదర్శులు వనజ శాంతారెడ్డి తదితర కవులు కళాకారులు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి,మల్లు రవిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర ,రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లేకపోవడంతో ఇటీవల రాష్ట్ర నాయకులు బాలానగర్ మండల అధ్యక్షులుగా ఉడిత్యాలకు చెందిన మామిడి గుట్ట శంకరును నియమించినట్లు తెలిపారు. రాజాపూర్ మండల అధ్యక్షులుగా దోండ్లపల్లికి చెందిన కృష్ణయ్య యాదవ్ నియమించడంతో పలువురు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్అ పార్టీధ్యక్షులు రేవంత్ రెడ్డి పుష్పగుచ్చం బహుకరించి వారిని కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబ్నగర జడ్చర్ల నియోజకవర్గ రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ వారి కుటుంబ సభ్యులు,టీపీసీసీ సినీయర్ ఉపాధ్యక్షులు మల్లురవి గారికీ పుష్పగుచ్చం బహుకరించి వారి ఆశీస్సులు తీసుకున్న రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ ఉన్నారు.

పేలుతున్న తూటాల మాటలు

- కాల్చి వేస్తామని ఒకరు... కాల్చివేస్తే కోటి నజరానా అంటూ మరొకరు
- బహిరంగంగానే సవాళ్లు
- ప్రజాస్వామ్యం అపహాస్యం





(ఫైల్ ఫోటోస్)

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉదయనిది అన్న మాటలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దుమారం లేపుతున్నాయి. ముఖ్యంగా నాయకులు ఎన్నికల ఒత్తడిలో ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి దిలీప్ కుమార్ అన్న మాటలు విస్మయానికి గురి చేస్తున్నాయి. హైందవ సాంప్రదాయాన్ని నిర్మూలిస్తామన్న ఉదయనిది నీ పట్టుకొని కాల్చి చంపండి. చంపిన వారికి నజరానగా కోటి రూపాయలు ఇస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేయడం దుమారం రేపుతుంది. ప్రజాస్వామ్య బద్ధంగా చర్యలు తీసుకుంటే ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు. చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకునే విధంగా మాట్లాడడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను కాల్చండి అంటూ మాట్లాడారు. వీరి మాటలపై కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామిక వాదులు సైతం మండిపడ్డారు.

ఇక ఉదయనిధికి మద్దతుగా అనేకమంది కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులు అండగా నిలుస్తున్నారు. బీజేపీ అంతర నిజస్వరూపం ఇలా ఉంటుందా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయనిధి సనాతన ధర్మం వ్యాఖ్యలను ప్రజాస్వామిక వాదులు సమర్ధిస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. ఉదయనిది చెప్పిన దాంట్లో అక్షరం ముక్క తప్పులేదని ప్రజలు అంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే అక్రమ దారులను కట్టడి చేయ డంలో బీజేపీ దష్టి సారించాలని సూచిస్తున్నారు. బీజేపీ తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మతాన్ని ఆయుధంగా వాడుతోందని కొందరు మండిపడ్డారు. ప్రజల మతపరమైన భావాలను రెచ్చగొట్టి.. ఆ మంటల వెచ్చదనంలో బీజేపీ చలికాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. భారత నిర్మాణాన్ని, దేశ ఐక్యతను నాశనం చేయాలని ప్రయత్నిస్తోందని తెలిపారు.

బీజేపీ నైజం బయట పడుతుంది



బీజేపీ నాయకులు దిలీప్ ఆచారి నైజం బయటపడింది. సమాజంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. విధానాల పట్ల విమర్శలు చేయవచ్చు. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే కోర్టుకు వెళ్లవచ్చు. అలాంటివి కాకుండా ఒక రౌడీలా కాల్చివేయండి కోటి రూపాయల నజరానా ఇస్తానంటూ ప్రేలాపనలు పలకడం సరికాదు.

కాశన్న, ప్రముఖ రచయిత నాగర్‌కర్నూల్

ఎవరైనా రాజ్యాంగానికి లోబడి మాట్లాడాలి



మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ఎవరైనా విధానాల పట్ల మాట్లాడవచ్చు. విమర్శలు చేయవచ్చు. విధానాల పట్ల విమర్శలు చేసేది పొయ్యి కాల్చండి. కోటి రూపాయలు నజరానా ఇస్తానన్నడం హాస్యాస్పదం. రాజ్యాంగ విరుద్ధం. ఇప్పటికైనా దిలీప్ తను అన్న మాటలు వెనక్కి తీసుకోవాలి. లేనిచో ప్రజలే బుద్ధి చెప్తారు.

అర్థం రవి , కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగర్ కర్నూల్

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ నాయకులు సహనం కోల్పోతున్నారు. మాటల తూటాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఒక పార్టీకి చెందిన నాయకులు కాల్చిపారేస్తామని అంటే బీజేపీలు ఒక అడుగు ముందుకేసి కాల్చివేస్తే కోటి రూపాయలు నజరానా ఇస్తామని ప్రకటిస్తున్నారు. వీరి ప్రకటనలు చూస్తుంటే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైనట్టుగా కనిపిస్తోంది. ప్రజలకు చేసే సేవలు వదిలి నేల మీద సాము చేస్తున్నారని ప్రజాస్వామిక వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్ తరాలు క్షమించవు



2002లో గుజరాత్ అల్లర్లు బీజేపీ హింస, ద్వేషానికి బీజాలు వేసిందన్నారు. ఇటీవల ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్, హర్యానా లో చెలరేగిన హింసాత్మక ఘర్షణలు వేలాది మంది అమయాక ప్రజల ప్రాణాలను, ఆస్తులను బలితీసుకుందని మండిపడ్డారు. ఇప్పటికైనా బీజేపీ విష సంస్కృతి నిలపాలి. లేనిచో భవిష్యత్ తరాలు క్షమించవు

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా భీంపల్లి శ్రీకాంత్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, ఉపాధ్యాయులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2023 ను అందుకున్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, క్రీడా, సాంస్కృతిక, యువజన సర్వీసులు, పురావస్తు, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్నతమైన స్థానం ఉందన్నారు. అలాంటి గురువు స్థానాన్ని పొందాలంటే ఎంతో అదృష్టం కావాలన్నారు. భావిభారత నిర్మాతగా గురువును పూజిస్తామన్నారు. ఎంతో కష్టపడి గురువు స్థానాల్లో చేరిన మీకందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, ఎస్పీ నరసింహ, అడిషనల్ కలెక్టర్ మోహనరావు, డిఇఓ రవీందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య, సి.ఎం.ఓ బైకని బాలుయాదవ్, ఎ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో లిటిల్ ఏంజల్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నారాయణపేట పట్టణంలో ఇటీవలే జరిగిన డ్రాగన్ షోటోకాన్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో లిటిల్ ఏంజల్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ హెచ్.ఉజ్వల తెలిపారు. ఈ పోటీల్లో తులసిరాం, పి.గణేష్, ఎం.ప్రవీణ్, కే.గణేష్, శిరీష, అమ్ములు, మేఘన, సంజన బంగారు పతకాలు, ఐశ్వర్య, సాక్షి, పవిత్ర, రామేశ్వరి, గీతిక రజత పతకాలు, నవ్య, నిహారిక కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. స్కూల్లో మంగళవారం పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రఘు, కరాటే మాస్టర్ , డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా మహబూబ్నగర్ అర్బన్ అధ్యక్షుడు ఎస్ కే.మోసీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అక్రమంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ - మిడ్జిల్

గత రెండు రోజుల నుండి మిడ్జిల్ మండలంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు మరియు దుందుభి వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామాల ప్రజలకు ఎస్సై రాములాల్ నాయక్ వర్షాల పైన అవగాహన కల్పించారు. దుందుభి వాగులు రెండు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రైతు సోదరులు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఎట్టి పరిస్థితులలో వాగులను దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. ఏ విధమైన అపత్కార పరిస్థితులు ఎదురైనచో 100 నెంబర్ కు డయల్ చేయవలసిందిగా, పోలీస్ స్టేషనుకు ఇన్ఫర్మేషన్ అందించాలని రైతులకు సూచించారు. అనంతరం కొత్తూరు వెలుగోముల రహదారినీ ముళ్ళ కంపలతో మూసివేశారు.

ఆరకటికలు రాజకీయంగా ఎదగాలి : సర్పంచ్



నవతెలంగాణ -మిడ్జిల్

ఆరకటికలు గ్రామస్థాయి నుండి రాజకీయంగా ఎదగాలని, పిల్లలను ఉన్నత విద్య చదివించే విధంగా ఆరకటికల తల్లిదండ్రులు కృషి చేయాలని సర్పంచ్ నిరంజన్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని రాణి పేట గ్రామంలో మండల స్థాయిలో ఏర్పాటుచేసిన అరకటికల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు కూడా ఆరకటికలకు రాజకీయ ,ఉద్యోగ రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికీ కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న ఆరకటికల అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని 50 సంవత్సరాలకే పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు హకేంకార్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంఘం మండల అధ్యక్షులుగా అంజయ్య

ఆరకటిక సంఘం మండల అధ్యక్షులుగా అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ జి, కళ్యాణ్ కార్, జహంగీర్, హుస్సేన్, తుల్జా రామ్, గోపాల్, అంబాజీ ,మధు, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సంవత్సరం ద్రాక్ష సీతాఫల్ అందేనా ?

- వర్షాలు లేక ఖాతా, పూత లేని సీతాఫల్.
- ఇప్పటికే అమ్మడానికి రావలసిన సీతాఫల్ పండ్లు.

నవతెలంగాణ బాలానగర్

ఈ సంవత్సరం ప్రజలకు అందని ద్రాక్షగా సీతాఫల్ పండ్లు లేనట్లే ఈ సంవత్సరం వర్షాలు సక్రమముగాపడకపోవడంతో వర్షానికి ఆధారపడిన పండ్లు సీతాఫల్ గుట్టల పైన. వాగుల వంకల పైన ఉండే ఈ సీతాఫల్ సెప్టెంబర్ మొదటి వారంలో అమ్మడానికి తినడానికి రావలసిన పనులు నేటికీ ఖాతా. పూత లేక వేలవేల పోతుంది కొంతమంది రైతులు ఈ నెలలో సీతాఫల్ పండ్ల పైన ఆధారపడి ఉండేవారు. షాద్‌నగర్ ,జడ్చర్ల, మహబూబ్‌నగర్ పలు ప్రాంతాలకు వెళ్లి సీతాఫల్ అమ్ముకొని జీవనం గడిపే కూలీలకు నష్టం ఏర్పడింది.వరుడుని దెబ్బతో అంతా అతలాకుతులం మామిడి పండ్ల మాదిరిగానే సీతాఫల్ పండ్లు వర్షానికి పండుతాయి ఈ సంవత్సరం రైతులు వర్షానికి ఆధారపడి పంటలు సాగు చేశారు. సక్రమముగా వర్షాలు కురియకపోవటంతో రైతులు సాగుచేసిన మొక్కజొన్న. జొన్న. కంది, పత్తి తదితరుల పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కేవలం మొలకలకు జీవం పోసినట్లు అవుతుందే తప్ప పంటలు మాత్రం చేతికి వచ్చే అవకాశం లేదని రైతులు తెలిపారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ - జడ్చర్ల

గురువులు మార్గదర్శకులని, ఈరోజు గొప్పగొప్ప స్థానాల్లో ఉన్న వారందరూ గురువు నుంచి విద్యను గ్రహించిన వారే అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గారి ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులకు మరింత గౌరవం పెరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలు పెరిగాయన్నారు. 2014 ముందు నియోజకవర్గంలో 5 జూనియర్ కళాశాలలే ఉండేవని, ప్రస్తుతం 12 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తుండడంతో నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయస్థాయిలో రాణిస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను కూడా చేపడు తున్నామని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి అతిత్వరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుందని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేసి సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మున్సిపల్ చైర్ పర్సన్ దోరపల్లి లక్ష్మీ రవీందర్, ఎంఈఓ మంజులాదేవి,కౌన్సిలర్లు, మూడ డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్ లు, మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ - మిడ్జిల్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చింది ఉపాధ్యాయులని జెడ్పీటీసీ శశిరేఖ బాలు ఎంపీపీ సుదర్శన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,కృష్ణానాయక్,వెంకటయ్య,మోహన్, శ్రీను,మల్లయ్య,సుధాకర్ ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి :ఎంపీపీ

నవ తెలంగాణ - మిడ్జిల్

ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహా నిధి వరం లాంటిదని ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యేడాక్టర్ సి.లక్ష్మారెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన పావనికి మంజూరైనా రూ. 18 వేలు ముఖ్యమంత్రి సహాయ చెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కేసిఆర్ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగయ్యసురేష్, చంద్రబాబు ముదిరాజ్ పాల్గొన్నారు.

రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కత్తెర కృష్ణయ్య

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి కత్తెర కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అనంతరం రేవంత్ రెడ్డి గారికీ పుష్పగుచ్చం బహుకరించి వారిని కుటుంబ సభ్యలతో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ గార్లు ఉన్నారు.

సామాన్య పౌరుడు నుంచి ప్రధానమంత్రిని తీర్చిదిద్దేది గురువులే : మంత్రి





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సమాజంలో సామాన్య పౌరుల నుండి ప్రధానమంత్రిని తీర్చిదిద్దిన ది గురువులేనని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో ప్రసంగించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నప్పటి నుంచి గురువుల మాట విని క్రమశిక్షణతో పెరిగిన విద్యార్థులు గొప్పగా అభివృద్ధిలోకి వస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ధైర్యంగా టీచర్లు ఉద్యమంలో వారి పాత్ర వెలకట్టలేనిది గుర్తు చేశారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా చాలామంది గ్రామాల్లో తమ సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు సరైన మౌలిక సదుపాయాలు లేని బడుల్లో పాఠాలు చెప్పిన చెప్పిన ఉపాధ్యాయులు నేడు తెలంగాణ ఏర్పడిన తర్వాత చక్కగా తీర్చిదిద్దిన బడుల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. దేశంలోనే ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందిస్తున్నది మన రాష్ట్రమే అని తెలిపారు. ఒకప్పుడు అత్యధిక పేదరికం, కరువు, నిరక్షరాస్యత ఉన్న జిల్లా పాలమూరు అని పాఠాలు చెప్పే దశ నుంచి నేడు అన్ని రంగాల్లోనూ మన జిల్లా ముందు వరదలోకి వచ్చిందని చెప్పే పరిస్థితి రావడం గొప్ప గొప్ప విషయంగా అభిమానించారు.లక్షలు ఖర్చు చేసి పిల్లలను చేర్పించేన ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ బడుల్లో పని చేసే ఉపాధ్యాయులు అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో-జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, ఎస్పీ నరసింహ, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఆర్డీవో అనిల్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణ గౌడ్, రఘురాం రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యుత్ శాఖలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ట్రాన్స్కో ఎస్సీ కార్యాలయం ముందు తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ,20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సి.బి.డి సెంట్రల్ బ్రేక్ దౌ న్ గ్యాంగ్ మెన్స్ ఎస్.ఎం.జి స్పెషల్ మెయింటెనెన్స్ గ్యాంగ్ మెన్స్ ఆర్టిజన్ కార్మికులకు గతం లో మాదిరిగా గ్రేడ్ వన్ జీతాలు ఇవ్వాలిచ్చి, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రోజురోజుకు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జీతాలు పెంచాల్సింది పోయి 17వేల జీతాలు తగ్గించడం ట్రాన్స్కోకు తగదన్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా రాష్ట్రస్థాయిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల తరపున పోరాడుతామని వారు హెచ్చరించారు. ట్రాన్స్కో ఎస్సీ కార్యాలయం ముందు ధర్నానంతరం ట్రాన్స్కో ఎస్సీ వాసుదేవారావుకు వినతి పత్రం అందజేశారు. ఇందులో యూనియన్ నాయకులు అంజయ్య గౌడు, కాసిం వలి ,శంకర్, కురుమయ్య ,శ్రీకాంత్, వెంకటయ్య ,కృష్ణ చైతన్య, ఈశ్వర్, వెంకటేష్ తదితర గ్యాంగ్ మెన్ కార్మికులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట : ఎంపీపీ



నవ తెలంగాణ -బాలానగర్.

జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రాష్ట్రంలోని మత్స్యకారుల కుటుంబాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని, కులవృత్తుల వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వస్తుందని రాజాపూర్ మండల ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దోండ్లపల్లి గ్రామ పంచాయతీలోని కుమ్మరి కుంట చెరువులో మత్స్యకారుల సమక్షంలో చేప పిల్లలను వదిలినట్టు ఎంపీపీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో మత్స్య సంపద గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేస్తోందన్నారు. దీంతో ఏడాది పొడవునా మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. కుల వృత్తుల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, భారత రాష్ట్ర సమితి పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ , మత్స్యకారుల సంఘం అధ్యక్షులు నెల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ నెల్లి మల్లేష్, పండ్ల సత్యం, దుబ్బ ఆంజనేయులు, నరసింహ, వార్డ్ సభ్యులు చెన్నయ్య, వెంకటేష్, కుమార్, నరేష్, జహంగీర్, రాజు, నర్సిములు, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సౌతిండియా కరాటే పోటీలకు జిల్లా విద్యార్థులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగే 2వ సౌతిండియా కరాటే చాంపియన్ షిప్ కు జిల్లా కేంద్రానికి చెందిన జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా, కింగ్ షోటోకాన్ క్లబ్ విద్యార్థులు వెళుతున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీకే షోటోకాన్ చీఫ్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ త్రివేండ్రంలో జరిగే సౌతిండియా కరాటే పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి విద్యార్థులు వెళుతున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ కు చెందిన ఎస్.ఐశ్వర్య (అండర్-8 కటా, కుమితే), కె.జయవంత్ (అండర్-9కటా), కె.జ్యోష్న (అండర్-10 కటా), హరిణి (అండర్-11 కటా, కుమితే), ఎస్.అభినవ్ (అండర్-12 కటా), కె. భవ్యా (అండర్-12 కటా, కుమితే), రాంచరణ్-(అండర్-14 కుమితే), ఎం.భూపేష్ గౌడ్ (అండర్-14 కుమితే), వినయకుమార్ (అండర్-16 కటా), నవతేజ (అండర్-16 కుమితే) పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. సౌతిండియా కరాటే పోటీల్లో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ విద్యార్థులు గత రెండేళ్లుగా జీకే షోటోకాన్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ సౌత్ ఇండియా కరాటే పోటీల్లో క్లబ్ కు చెందిన మహ్మద్ అర్ష్ జమీల్ (అండర్- 18ం కటా), మహ్మద్ ఉజేఫ్ షరీఫ్ (అండర్-18 కటా) ఎంపికైనట్లు తెలిపారు. సౌతిండియా కరాటే పోటీలకు తమ క్లబ్ విద్యార్థులు ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు. పోటీల్లో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ గతంలో పలుసార్లు రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీకే షోటోకాన్ పట్టణ ఉపాధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం 06 సెప్టెంబర్ 2023 | www.navatelanaga.com

మంత్రులకు రైతు సంఘం కృతజ్ఞతలు



వనపర్తి : రైతులకు రుణమాఫీ కి నిధులు విడుదల చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లకు రైతు సంఘం జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2018 సంవత్సరంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి ఈ మధ్యకాలంలో లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేసిందన్నారు. నిన్న ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మిగతా రైతులకు 2018 సంవత్సరంలో లక్ష రూపాయల వరకు ఉన్న రుణాన్ని వడ్డీ కలుపుకొని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా 110000. 115000.120000 ఈ విధంగా రుణమాఫీ చేస్తామని సోమ వారం ప్రకటించినందుకు వారికి రైతు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మళ్లీ బ్యాంకు వాళ్లు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణాలు ఇచ్చే విధంగా చూడాలని వనపర్తి జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.

ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ -వనపర్తి

నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రం పంచాయతీరాజ్ పాత కార్యాలయం ఆవరణలో ఏకధాటిగా వర్షం పడుతున్నా లెక్కచేయక కాంట్రాక్టు ఉద్యోగులు తమ చిన్న పిల్లలతో కలిసి ఆరవ రోజు నిరవధిక సమ్మెకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.డీఈవోలు, అకౌంటెంట్లు, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్టులు, హెల్త్ మేనేజర్లు, ల్యాబ్ టెక్నిషన్స్ రాఘవేందర్, మదన్, వెంకటేష్, సమీర్, విజయ్, రాజేష్ గౌడు ,ప్రవీణ్, రత్నం, చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, ప్రమీల, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల వల్ల పంటలను కాపాడుకోవాలి

నవతెలంగాణ - మదనాపురం



అదిక వర్షాల వల్ల పంటలను కాపాడుకునే విదానాలపై ఉద్యానవన నిపుణులు సురేష్ కుమార్ పలు సూచనలపై అవగాహన కల్పించారు. మదనాపురం మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.అదిక వర్షాల వల్ల చేపట్టాల్సిన చర్యలు,వర్షాలు తగ్గాక పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు,పంట రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.జిల్లాలో ప్రధానంగా మమాడి, చినీ పండ్ల తోటలు మిరప, టమాట,దోస మొదలైన వాటిని సాగు చేస్తున్నారన్నారు. కూరగాయల పంటలు,పూల తోటలు 25నుండి 30 రోజుల దశలో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం కురిసే వర్షాల వల్ల ముంపుకు గురి కావడమే కాకుండా తేమ చేరుతుందన్నారు. ఇలా ఉంటే మొక్కలు పోషకాలను గ్రహించలేవన్నారు.నేలపై పొరల నుండి లోపల పొరలకు పోషకాలు తాత్కాలికంగా అడుగింటు పోతాయన్నారు.అందుకోసం పంట లను కాపాడుకునేందుకు తప్పక జాగ్రత్తలూ పాటించాలని సూచించారు.

చీడ పురుగుల నివారణ పై అవగాహన

రేవల్లి : రేవల్లి మండలం చెన్నారం గ్రామ సర్పంచ్ రమేష్ కృషి విజ్ఞాన కేంద్రం మదనాపూర్ సీనియర్ సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, హైదరాబాద్ రాజేందర్ నగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ లో మొక్కజొన్న పంట యాజ్యమన్య పద్ధతులు, తెగుల నివారణ మరియు కత్తెర పురుగు ఇతర చీడ్డ పురుగు నియంత్రణ చేసి పంటలో లాభ సాటిగా వచ్చే విధంగా మెలకువలను తెలిపారు.ఈ రెండు రోజుల శిక్షణ శిబిరానికి చెన్నారం గ్రామ సర్పంచ్ రమేష్ , గ్రామ రైతులు చిన్నాగౌండ పెద్ద కాశయ్య, పెద్ద రాములు, శివ లింగం, ఇసుక రాములు,పెద్దుర్ కృష్ణ,బంకల రాములు,బంకల శేఖర్, స్వామి,బంకల కృష్ణ ,నాగేంద్రం పాల్గొన్నారు.

బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట లో గల ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులు తనిఖీ చేశారు. వంటగది మరుగుదొడ్లను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సాహం ఉంటే పేద విద్యార్థుల సైతం ఉన్నత శిఖరాలను అవరోదించవచ్చునని సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని చదువులో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ప్రోత్సహించాలన్నారు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలకి తీయాలన్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన వేడికి భోజనం అందించాలని వసతి గ్రుహం లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం జీవిత సూర్యనారాయణ రెడ్డి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ తెరిసా వర్ధంతి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మదర్ తెరిసా వర్ధంతిని అదేవిధంగా టీచర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి లను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ మదర్ తెరిసా కులమత బేధాలను చూడకుండా కష్టాలలో ఉన్న వారిని ఆపదలో ఉన్న వారిని కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆమె ఎంతగానో సేవ చేశారు ఆమె చేసిన సేవలు ఎనలేనివని ఆ మాతృమూర్తి ని ఆదర్శంగా తీసుకొని మనం కూడా ముందు కెళ్లాలని ఆయన అన్నారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మంచి సంఘసంస్కర్త అని విద్య యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని సమాజంలో మార్పు జరగాలంటే చదువు ముఖ్యమని భావించి ఎందరో మహిళలకు చదువు నేర్పించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



వీపనగండ్ల :మండల పరిధిలోని రంగవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి,కాసిం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బి ,కాసింను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, డీఈవో డీఈవో గోవిందరాజులు చైర్మన్ గట్టు యాదవ్ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేసి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

మదనాపురం : ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు కష్ట పడ తారని ప్రదానోపాద్యాయులు ఖాజా మైనద్దిన్ అన్నారు.మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ భారతి ట్యాలెంట్ స్కూల్ లో మంగళవారం నాడు ఉపాద్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు.గురువుల వల్లే ఉన్నత స్థాయిలకు చేరడం సాధ్యమని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాద్యాయ సిబ్బంది రజియా బేగం,మమత,సత్యావతమ్మ బాలబాలికలు పాల్గొన్నారు.

ప్రేమోన్మాది శివకుమారున్ని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ -వనపర్తి

ప్రేమోన్మాది, హంతకుడు శివకుమార్ను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెళ్లి చేసుకోవాలని సంఘవిని పొడిచి, అడ్డువచ్చిన ఆమె తమ్ముడు పృథ్విని చంపిన శివకుమార్ మానవ మృగమని విమర్శించారు. అతని కన్నతల్లే శివ కుమార్ ను ఉరి తీయమని చెప్పిందని, అతడు ఎంత ప్రమాదకారో అర్థమవుతోందన్నారు. ప్రేమోన్మాదానికి బలైన సంఘవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. గతంలో శివకుమార్ తండ్రిని కూడా చంపినట్లు చెబుతున్నారని సమాజంలో ఉండటానికి అనర్హుడని, ఉరి తీయడమే సరైన శిక్ష అని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలో తీవ్రమైన నేరాలు బాగా పెరిగాయని భార్య మీద కోపంతో ఎనిమిదేళ్ల కూతురును తండ్రి బ్లేడుతో గొంతు కోసి చంపారన్నారు. మహిళలు, బాలికలు, పిల్లలపై నేరాల అదుపులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ పౌరులను తయారు చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం





నవతెలంగాణ- వనపర్తి

మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ పౌరులను తయారు చేయడానికి తాత్వికంగా బోధించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హాల్లో మంగళవారం ఉదయం జరిగిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు. ఈ కార్ర్యమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధ్యక్షత వహించగా ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా మొదటి గురువు తల్లి, తండ్రి ఆ తర్వాత తనకు ఉపయోగపడే విషయాలు, భవిష్యత్తుకు దారి చుపగలిన వారు ఎవరైనా గురువే అని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు బోధించే వారు అందరూ ఉపాధ్యాయులే అని అందువల్ల ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. సమకాలీన పరిస్థితులకు అను గుణంగా, భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని సమాజాన్ని నడిపించే వాడు నాయకుడు అవుతాడని, సమాజం అటువంటి న్నాయకుడినే ఎన్నుకోవాలని సూచించారు. కొత్త విజ్ఞానాన్ని, పురోగతిని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కాబట్టి కొత్త తరాన్ని తయారు చేయాలని పిలుపునిచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణ 20వ శతాబ్దంలో ఒక గొప్ప తాత్వికవేత్త అని చెప్పారు. తాను నిత్యవిద్యర్తిగా ఉంటూ నేర్చుకున్న విషయాలను ఇతరు లకు బోధించేవాడు అని తెలిపారు. అందుకే ఆయనను ప్రపంచ స్థాయి ఫిలాసఫర్ అంట రాని తెలిపారు. భారత దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం సర్వేపల్లి విద్యా బోధన చేశారని కొనియాడారు. వనపర్తి జిల్లాలో రాష్ట్రస్థాయి నే కాకుండా జాతీయ స్థాయి విద్యాలయాలు ఉన్నాయని అందులో చదివే విద్యార్థులకు తాత్వికతతో ఉత్తమ బోధన అందించి వనపర్తి జిల్లాను విద్యాపర్తి జిల్లా గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శోభారాణి, మునింద్రమ్మ, మురళి కృష్ణ ను మంత్రి అభినందించారు. వనపర్తి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన 44 మంది ఉపాధ్యాయులను మెమెంటో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైన గురుతర బాధ్యత లు కలిగిన వృత్తిగా అభివర్ణించారు. అందువల్ల ఉపాధ్యాయులు తమ గురుతర బాధ్యతలను విస్మరించవద్దని గుర్తు చేశారు. జిల్లాలో చాలా పాఠశాలలలో ఉత్తమ బోధన జరుగుతుందని, కొన్ని పాఠశాలలు మాత్రం చిన్న చిన్న కారణాలు చెపుతూ తమ బాధ్యతల నుండి తప్పించుకుంటున్నారు అన్నారు. ఇప్పుడున్న పిల్లలు కష్టపడి చదివే జిజ్ఞాస ఉన్నవాళ్ళని వారికి ఉత్తమ విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ఉపాధ్యాయుదిగా ఉంటూ దేశ నిర్మాణంలో ఎంతో వ్యవహరించారని కొనియాడారు. తాను కలెక్టర్ కావడానికి ఉపాధ్యాయులే కారణమని తన తల్లిదండ్రులు సైతం ఉపాధ్యాయులే అని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యా విధానాలు మరాల్సిను ఉంటుందన్నారు. ఎప్పుడు నిత్యవిద్యార్తిగా ఉంటూ కాలానికి అనుగుణంగా విద్యాబోధన చేయా లన్నారు. కృత్యాధార బోధన, ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి, లక్ష్యా ఇదేకోవకు చెందిన విగా తెలిపారు. ఈ కార్యక్రమ ంలో అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, డి. ఈ. ఓ గోవిందరాజులు, మున్సి పల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్, ఎం. ఈ. ఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు పాల్గొన్నారు.







ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



నవతెలంగాణ -పాన్‌గల్

ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని , రెగ్యులేషన్ చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు రేణుక శ్యామల అన్నారు. పాన్గల్ మండల కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. పాన్గల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు రేణుక శ్యామల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా. మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. ఆన్లైన్ పనిచేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిని, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమూరి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. వాలంటరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆశలకు పని భారం తగ్గించాలి జాబ్ చార్టును విడుదల చేయాలన్నారు. అనంతరం డాక్టర్ చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో సరస్వతి అలివేల, లలిత ,లక్ష్మీ, మహేశ్వరి , అరుణ, భాగ్య శివరాణి, సువర్ణ, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

7న శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వనపర్తి : వనపర్తి జిల్లా నందగోపాల యాదవ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీ జరగనున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నామని యాదవ సంఘం భవనంలో యాదవ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను సంఘం నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల నాయకులు, ప్రజలు, పత్రికా విలేకరులు, పుర ప్రముఖులందరూ సతీసమేతంగా హాజరు కావాలని వారు కోరారు. ఆహ్వాన పత్రిక విడుదల కార్యక్రమంలో పట్టణ ప్రథమ పౌరుడు ఏర్పుల గట్టు యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏర్పుల వెంకటయ్య, యాదవ్ సంఘ పట్టణ అధ్యక్షులు చిన్నయ్య, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కౌన్సిలర్ జంపన్న, ఆవుల శీను, నక్క మహేష్, ఏరువా హరి, నాయకులు గోపాల్, ఏర్పుల రవి, యువ నాయకులు రఘు, యాదయ్య, సంఘ నాయకులు జంగిడి రాజు, గాద్దుల బాలస్వామి, బీరయ్య తదితరులు ఆవిష్కరించారు.

రుణమాఫీ జాబితాలను నోటీసు బోర్డుల్లో పెట్టాలి :సీపీఐ



నవ తెలంగాణ- వనపర్తి

లక్ష వరకు వంట రుణమాఫీ జాబితాలను బ్యాంకులు, గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డులో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి కళావతమ్మ స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పానగల్ తో పాటు పలు మండలాల్లో లక్షలు లోపుఅప్పు ఉన్న మాఫీ కాలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఉదాహరణకు పానగల్ బ్యాంకులో అప్పు తీసుకున్న కేతేపల్లి గ్రామ రైతులు గడమాల కుర్మయ్య, మాల కురుమమ్మ, దళిత కృష్ణయ్య, రాముడు తదితరులకు రుణం మాఫీ కాలేదని చెప్పారన్నారు. రూ.లు 70 వేల లోపు రుణం తీసుకున్నట్లు చెబుతున్నారన్నారు.ప్రతి గ్రామంలో ఇలాంటి రైతులు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ప్రభుత్వం నుంచి ఎంత మాఫీ వచ్చిందో తెలుసుకునే అధికారం రైతులకు ఉందన్నారు.రూ.లు 25 వేల లోపు ఒక విడత, ఆ తర్వాత 37 వేల వరకు మరో విడత మాఫీ చేసినట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించగా, తాజాగా లక్ష వరకు మాఫీ చేసినట్లు చెబుతోందని, ఎంత మాఫీ వచ్చింది ఇప్పటివరకు రైతులకు తెలియటం లేదన్నారు. బాంకర్లను అడిగిన వివరాలు చెప్పటం లేదని రైతులు వాపోతున్నారన్నారు. మూడు విడతల మాఫీ జాబితాలు నోటీసు బోర్డులో పెడితే ఈ సమస్య తీరుతుందన్నారు. అసలు, వడ్డీ, మాఫీ ఎంత అన్నది రైతులకు స్పష్టత వస్తుందన్నారు. ఇంకా పలువురికి మాఫీ కాలేదని ఆర్థిక మంత్రి హరీష్ రావు అంటున్నారని, ఆ రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు బ్యాంకులనుంచి సేకరించి మాఫీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు.జయమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు నిర్మాణ ప్రధాతలు ఉపాధ్యాయులే



వనపర్తి రూరల్‌లో..



మదనాపురంలో..

రేవల్లి : వనపర్తి జిల్లా రేవల్లి మండలం మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో అలాగే మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నిక చేసి అవార్డులు ఇచ్చారు.. రేవల్లి మండల కేంద్రంలో భాగంగా పి. ప్రసాద్ హెడ్మాస్టర్ జడ్.పి.హెచ్.ఎస్ రేవల్లి కి వనపర్తి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందించారు.అదేవిధంగా మన రేవల్లి మండలంలోని తలపనూరు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ ఆయేషా జబిన్ గారికి మరియు కొంకలపల్లి గ్రామం హెడ్మాస్టర్ రాజు గౌడ్‌కి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు జిల్లా మంత్రివర్యులు శ్రీ నిరంజన్ రెడ్డి , జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మన జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందు లాల్ పవర్ , జిల్లా విద్యాధికారి శ్రీ గోవిందు రాజులు ఉన్నారు.

రేవల్లి : గోపాల్ పేట బుద్ధారం గండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. ఆరోగ్యం అన్నారు. మంగళ వారం పాఠశాల జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మమ్మ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జానకి, ఉపాధ్యాయినీలు ప్రసన్న, హరిత, శ్రీలత, హబీబా,పారిజాత,స్వాతి,లక్ష్మీ, లావణ్య, నాగలక్ష్మి, పండరి భాయ్, సుజాత, ఉపాధ్యాయులు, ఈశ్వరయ్య వెంకట్ స్వామి నాగరాజు, రామకృష్ణ, శివకుమార్, సంతోష్ కుమార్,వెంకటేష్ ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని లలిత పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు తమ గురువుల పట్ల ఉన్న గౌరవంతో తమ తరగతి ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాం ఇచ్చి శాల్వాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యా యులు రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, సోమరితనాన్ని విడిచి చుర రుకైన స్వభావాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.

మదనాపురం : విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేస్తూ వారి లక్ష్యాలను సాధించేందుకు ఉపాధ్యాయుడు నిరంతరం శ్రమిస్తాడని ప్రదానోపాధ్యాయులు పావనం చంద్ర శేఖర్ అన్నారు.మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఉద్దేశించి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు.ఉన్నత స్థాయికి చేరుకున్న ప్రతి ఒక్కరూ గురువు వల్లే సాధ్యపడతారని వెల్లడి ంచారు.అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై మాట్లాడించి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఉపాద్యాయ సిబ్బంది మమతా రెడ్డి, కిరణ్ కుమార్,ఐఈడి నరేందర్ రెడ్డి బాలబాలికలు పాల్గొన్నారు.



రేవల్లిలో..

అనుషకు ఘన సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వెంకటేశ్వర గౌడ్ కూతురు అనూష నీట్ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లా వైద్య కళాశాలలో వైద్య వైద్య సీటు సాధించడం విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు మంగళవారం ఇంటికి వెళ్లి పులబుకే శాలువాతో అనుషకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎంబీబీఎస్ విజయవంతంగా పూర్తిచేసి పేదలకు వైద్య సేవ లు అందించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సి హెచ్ వెంకటయ్య, ఆశన్న మురళి ఈశ్వర్ , వెంకన్న, ఆంజనేయులు, ప్రవీణ్, రామకృష్ణ, వెంకటేష్, నవీన్ వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న లక్షలోపు రుణమాఫీ



నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించినటువంటి లక్షలోపు రుణమాఫీ ఇంకా కొనసాగుతూనే ఉంది. రేవల్లి మండల కేంద్రంలోనీ రుణ గ్రహీతలందరూ ముకుమ్మడిగా ఒకేసారి బ్యాంకు వద్దకు చేరుకోగానే ఒకింత తొక్కిసలాట తోపులాట జరిగింది. ఇందుకుగాను రేవల్లి ఆంధ్ర బ్యాంకు మేనేజర్, స్థానిక ఎస్సై శివకుమార్ గారి సహకారంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రుణమాఫీ కార్యక్రమాన్ని సజావుగా సాగే విధంగా కొనసాగిస్తున్నారు. ఈ రుణమాఫీ కార్యక్రమం మొదలుపెట్టి వారం రోజులు కావస్తున్న రైతులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. అంటే ఇంకా పూర్తవలేదని అర్థం అవుతుంది. కొందరు గ్రహీతలు వచ్చి రోజంతా గంటలు తరబడి నిలబడ్డా కూడా వారికి సంబంధించిన రుణమాఫీ కాలేదని అసహనంగా వెను జరుగుతూ ఉంటే చూసిన స్థానికులు వారిపై జాలి చూపడం తప్ప ఏమి చేయలేని పరిస్థితి. ఈ రుణమాఫీ కార్యక్రమం ఏ ఎప్పటి వరకు పూర్తవుతుందో వేచి చూడాల్సిందే.

11 నుంచి అంగన్వాడీ టీచర్ల నిరవధిక సమ్మె



పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని లేనిపక్షంలో ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మెకు అంగన్వాడీ టీచర్లు దిగుతారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకురాలు జ్యోతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ ఎండి.యూసుఫ్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల డిమాండ్‌ను నెరవేర్చకపోతే సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మెను చేస్తామని సమ్మె నోటీసులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ప్రతి సారి అంగన్వాడీలను మోసం చేస్తుందని వారు విమర్శించారు. అదేవిధంగా టీచర్లకు 10లక్షలు ఇవ్వాలని, 5లక్షలు హెల్పర్లకు పెన్షన్స్ ఇవ్వాల న్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా గుర్తిం చాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్య లు వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో జ్యోతి, శైలిల, అలివేల, ఖాజాబీ, పాల్గొన్నారు.

ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు నిరసన



కోడేరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు, అధిక ధరలు పెంపునకు నిరసనగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి.నరసింహ, మండల కమిటీ సభ్యులు ఈశ్వర్, రమేష్, ఎండి.మాలిక్, వెంకటమ్మ, పి.రవి, మరాఠి వెంకటయ్య, రాజు, దేగ శివుడు, పి.రాములు. మాజీ ఉప సర్పం చ్ కే.లక్ష్మయ్య, కల్వకోల్ రాములు, ఆది కార్తీక్, శివ శంకర్, రామస్వామి పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు నవజాత శిశు రక్షణ కిట్లు

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైద్య సిబ్బందితో కలిసి నవజాత శిశు రక్షణ కిట్లను అంతజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాధురి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల గృహ సందర్శనలో భాగంగా నవజాత శిశువులను సందర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనించి పై అధికారులకు సమాచారం అందివ్వాలన్నారు. ఇచ్చిన సమాచారం మేరకు చికిత్స అందిస్తామన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో మాతా శిశు మరణాలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, ఉప సర్పంచి ఇబ్రహీం, వైద్య సిబ్బంది సూపర్వైజర్లు గౌస్, సునాదా, ఫార్మసిస్ట్ బాలరాజ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షానికి జలమాయంగా మారిన రోడ్లు



ఉప్పునుంతల : మండల పరిధిలో ఉప్పునుంతల తాడూరు శివారు బీటీ రోడ్డు మార్గ మధ్యలో కల్వర్టుపై నిలిచిన వర్షపు నీరు వారి గుంతలు, మండలానికి వివిధ పనుల పైన ప్రతిరోజు తాడూరు, వెల్టూరు, పిరటంపల్లి, పెనిమెళ్ల, కొరటికల్లు, రాయిచెడు గ్రామాల ప్రజలు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. పాలకులు, సంబంధిత ప్రభుత్వ పంచాయతీరాజ్ యంత్రాంగం స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

వెల్దండ : తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని వెల్దండ మండల ఉప సర్పంచ్‌లు మంగళవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉద్యమ నాయకునికి కేసీఆర్ ఉన్నత పదవి ఇచ్చి గౌరవించడం సంతోషకరమన్నారు. అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డికి పుష్పం గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మరోసారి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నర్సింహ , రమేష్ గౌడ్ , నర్సింహ , పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నీటిమడుగుల మారిన ప్రధాన గేటు



ఉప్పునుంతల : మండల పరిధిలోని తాడూరు గ్రామంలో మంగళవారం కురిసిన వర్షాలకు ప్రభుత్వ పాఠశాల ముందు ప్రధాన గేటు నీటి కుంటల మారి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. బడి పిల్లలు బడికి వెళ్లాలంటే నీటిలో నడవాల్సివస్తోంది. నీటిమడుగులో అటు ఇటు వెళ్లడానికి గ్రానైట్ రాళ్ల దారి పొడవునా ఏర్పాటు చేశారు. కాలుజారి పడిపోతే ప్రమాదంగా మారవచ్చు ఈ ప్రధాన సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం యంత్రాంగం స్పందించి నీరు నిలువ కాకుండా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

తెలకపల్లి : మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీజీవీబీ కార్వంగ బ్రాంచ్ మేనేజర్ పరమేశ్వర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని ఏపీజీవీబీ బ్రాంచ్ సీబీఆర్ఎం కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని, ఈ నెలకు సంబంధించిన 13 స్వయం సహాయక సంఘాలకు రూ.70లక్షలు రుణాలు ఇప్పించాలన్నారు. వనిత వ్యాపార వృద్ధి ద్వారా ప్రతి సంఘంలోని ప్రతి సభ్యురాలుకు రూ.20వేల చొప్పున రుణాలు మంజూరు చేస్తామన్నారు. నూటికి ఒక్క రూపాయి చొప్పున వడ్డీ ఉంటుందని తెలిపారు. ఈ బ్రాంచ్ పరిధిలోని కారువంగ, చిన్నముదునూరు, బండపల్లి, జమిస్తాపూర్, తాళ్లపల్లి, పుల్జాల గ్రామాలలోని స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు ఏప్రిల్ నుంచి ఆగస్టు నాటికి రూ.69లక్షలు రుణాలను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు బి.నిరంజన్, తెలకపల్లి శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ సీసీలు సుజాత, రాములు, గ్రామ సంఘం అధ్యక్షురాలు నారాయణమ్మ, వీవోఏలు శ్వేత, రేణుక, ఉమా, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత వాడలలో.. చినుకు పడితే చిత్తడే చిత్తడి



పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని కల్వకోల్ గ్రామంలోని దళిత వాడలలో నాలుగు వాన చినుకులు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారుతున్నాయని కాలినివాసులు తెలిపారు. ఈ చిత్తడి వల్ల కాలనీవాసులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వారు తెలిపారు. పాలకులు మారిన దళితవాడలలో రోడ్ల పరిస్థితి మారడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌కు, ఎమ్మెల్యేకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేదని వారు నిస్సహాయతను వ్యక్తం చేశారు. ఈ దుర్గంధ నుంచి విముక్తులను చేయడానికి నాయకులు, ఎమ్మెల్యే స్పందించి దళిత వాడలలో సీసీ రోడ్లు, సైడు కాలువలు వేయించాలని దళిత కాలనీవాసు అయినా సంఘం కురుమయ్య సంగం శంకరయ్య, కురుమయ్య, శ్రీరాములు కోరుతున్నారు.

శాస్త్ర స్కూల్లో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు..

వెల్దండ : మండల పరిధిలోని కొట్రాగేట్ సమీపంలోనీ శాస్త్ర స్కూల్లో మంగళవారం కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా చిన్నారుల గోపికలు, శ్రీకృష్ణ వేషధారణ పలువురిని ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరింపజేశాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజా సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై వేధింపులు ఆపాలి



కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. కల్వకుర్తి మండల పరిషత్ అధికారులకు స్థానిక గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపు 3 నుంచి 7 నెలలుగా వేతనాలు పొందడం లేదని ఆయన మండిపడ్డారు. ఇటీవల పంచాయతీ కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంచాయతీ కార్మికులకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. కొంతమంది అధికారులు కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శులు సైతం గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి : కలెక్టర్

నాగర్‌కర్నూల్ డెస్క్ : బీఎల్వోలు క్షేత్రస్థాయిలో 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాబోయే ఎన్నికల సందర్భంగా సంబంధిత బీఎల్ఓ, సూపర్వైజర్స్‌తో ఎస్వీ పీపీఈ ప్రోగ్రాంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఓటు వేయడానికి మోటివేట్ చేయాలన్నారు. ఈవీఎంలపై నైతిక విలువలతో ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. జిల్లాలో విద్యా సంస్థలలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అక్టోబర్ 1 నాటికి యువత ఎవరైతే 18ఏండ్లు నిండి ఉన్నారో(01.10.2005కి ముందు జన్మించినవారు) వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కాలేజీ వారిగా లిస్ట్ ప్రిపేర్ చేసుకుని వారు చదువుకునే కాలేజీలోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, బూత్ లెవెల్ ఆఫీసర్స్, విలేజ్ ఆర్గనైజేషన్ మహిళలు సమన్వయంగా పనిచేస్తే ఎన్నికలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయవచ్చన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్లు నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలన్నారు. ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్, దివ్యాంగుల ఓటర్స్‌పై దృష్టి పెట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటర్‌ను ఎన్రోల్మెంట్ చేయాలన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నా రు. ప్రజలలోకి ఎన్నికల కమీషన్ సందేశం విస్తృతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది, టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారో లేదో పరిశీలించాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోని పక్షంలో వెంటనే నమోదు చేసి ఓటర్ ఐడి కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే యాప్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఇలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. పోషకా అభ్యాస్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు రానున్న పోషక అభియాన్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు గర్భిణీల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మాతా శిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, జిల్లా పోషకాభియాన్ కో-ఆర్డినేటర్ విజ్ఞాన్, బీఎల్ఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.



ట్రాన్స్ జెండర్లు ఓటరుగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్



జిల్లాలోని ఉన్న 50మంది ట్రాన్స్ జెండర్లు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు ట్రాన్స్ జెండర్లకు కలెక్టర్ రూ.50వేల చెక్కులను, జాబ్ కార్డులు, గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ 12మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు అందజేశామ న్నారు. గుర్తింపు కార్డుల కోసం జిల్లా సంక్షేమ అధికారి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నాగర్‌కర్నూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధం గా ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ కార్డు కోసం ఫారం-6 నింపి సమీప బీఎల్ఓకు అందజేయాలని సూచించారు. ప్రతి ట్రాన్స్ జెండర్ పేరును ఓటరుగా నమోదు చేసేలా బీఎల్ఓలకు సూచించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ట్రాన్స్ జెండర్లకు కావలసిన అన్ని సర్టిఫికెట్లను జిల్లా యంత్రాంగం అందజేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఉపాధి కల్పనకు జిల్లాలోని ముగ్గురు ట్రాన్స్ సెంటర్‌లకు ప్రభుత్వం నుండి రూ.50వేల చెక్కులను ట్రాన్స్ జెండర్లు రామలక్ష్మమ్మ, సుజిత, మల్లికలకు అందజేశారు. ప్రభుత్వం అందజేసిన రూ.50వేలతో మంచి వ్యాపారం చేసుకుని ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ట్రాన్స్ జెండర్‌కు ఉపాధి హామీ జాబ్ కార్డును అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని సఖి కో-ఆర్డినేటర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి, సఖి సెంటర్ కో-ఆర్డినేటర్ సునీత, విజ్ఞాన్, వైయస్.నాయుడు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాసేవకే నా జీవితం అంకితం : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : ప్రజాసేవకే నా జీవితం అంకితమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని 2, 3, 4వ వార్డులలో రూ.కోటి 70లక్షల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్ల నిర్మాణం లాంటి పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు, ప్రతి ఇంటికి ఏదో ఒక దశలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అచ్చంపేట పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తూ నిధులను మంజూరు చేయించి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ముచ్చటగా మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సుంకరి నిర్మల, బాలరాజు, సోమ్లా నాయక్, మెరాజ్ బేగం, నీడ్స్ బాబా, నాయకులు అమీనొద్దీన్, రహమత్, మంజూర్, సాదిక్, మహబూబ్, ఖలీల్ ఖాన్, షకీల్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో అనిర్వచనీయమైన పాత్ర ఉపాధ్యాయులది : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : సమాజంలో అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని జీఎస్ఆర్ ఆదిత్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి, భారతదేశం గర్వించదగ్గ గొప్ప గొప్ప మేధావులను తయారు చేస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి అనిర్వచనీయమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపధ్యాయ దినో త్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుమతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తాడూర్ :మండల కేంద్రంతో పాటు అంతారం, యాదిరెడ్డిపల్లి, శిరసావాడ, తుమ్మల సుగర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యా లయ ఆవరణంల ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి పూలమాలవేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో అంతారం హెచ్‌ఎం శేషగిరి, కాంప్లెక్స్ హెచ్‌ఎం అనిల్‌కుమార్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు అర్జున్, కురుమయ్య, ప్రమోద్, విష్ణుమూర్తి, రాధిక, జ్యోతి పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో భారత మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఎస్ఎంసీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు



బిజినేపల్లి : మండలంలోని శాయినిపల్లి గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బయోసైన్స్ ఉపాధ్యాయుడు సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ అవంతి శంకర్ అభినందిం చారు.

వెల్దండ : మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌పి.వెంకటయ్య, గుండాల పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్‌గౌడ్, తిమ్మినోనిపల్లి పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొప్పు వెంకటయ్యలకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఎంపికైన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : విద్యార్థినీ విద్యార్థుల మత్తిస్కంలో అక్షరం అనే విత్తనాన్ని నాటి మహా వృక్షాలుగా తయారు చేసే వారే గురువులని అంతటి మహోన్నత వ్యక్తి భారతదేశ రెండవ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని మండల వాసవి క్లబ్ అధ్యక్షులు పోల చంద్రమౌళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మదిలేటిని, ఉపాధ్యాయులు స్వాతి, సరళ, నందీశ్వర్, పార్వతమ్మ మేరి, సునీల, సాయిశంకర్‌లను మండల వాసవి, అనిత క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వనిత క్లబ్ ఉపాధ్యక్షురాలు హైమావతి, వాసవి క్లబ్ సభ్యులు మల్లేష్, గుంత సుధాకర్, ప్రవీణ్ కుమార్, లక్ష్మణ శెట్టి, పాఠశాల ఉపాధ్యాయులు ప్రమీల, షాహిద్ బేగం, దేవయ్య, స్వాతి, సరళాదేవి, వెంకటస్వామి గౌడ్, వెంకట్, శంకర్‌రెడ్డి, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గురువులకు సన్మానం



అచ్చంపేట రూరల్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట నిర్వాహకులు అధ్యక్షులు లయన్ పులిజాల రమేష్ ఆధ్వర్యంలో 40మంది గురువులను సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరీ కళాంజలి శేఖర్, కోశాధికారి ముక్తాల వెంకటేష్, పోలిశెట్టి నరేష్, కుంభం ప్రవీణ్ గౌడ్, గోపీనాథ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

కొల్లాపూర్ : బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రగతిశీల పరిపాలనకు ఆకర్షితులై కోడేరు మండలం బాడుగదిన్నే తండాకు చెందిన 30 మంది ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

తిమ్మాజిపేట : మండల పరిధిలోని గొరిట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు అందజేశారు. అలాగే ఈ సంవత్సరం పదిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఇదిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. అనంతరం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పం చ్ మురళీధర్ రెడ్డి, శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు ఉత్తరయ్య, వెంకటస్వామి, విశ్రాంత ఉపాధ్యాయుడు సింగన్న పాల్గొన్నారు.

బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పైరవీలకు ఎలాంటి తావు లేకుండా నిర్వహించాలని, అక్రమంగా చట్ట విరుద్ధంగా జరుగుతాయన్న అపోహలను తొలగిస్తూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరగాలని బహుజన టీచర్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుబ్బయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతులను ఉపాధ్యాయ ఖాళీలను పదోన్నత లిస్టు ఉపాధ్యాయుల బదిలీలకు కావలసిన అర్హత పూర్తి వివరాలతో ముందు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీలు పదోన్నతులలో ఇలాంటి అవకతవకలు లేకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా చేపట్టి సగటు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధితునికి ఆర్థిక సహాయం

వెల్దండ : మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి మంగళవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ నాయకులు పోలే వెంకటేష్ ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, ఐకృత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హైదరాబాద్‌కు వెళ్లి బాధితుని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 11న ఛలో హైదరాబాద్

- సమస్యలు పరిష్కరించాలని మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు



నాగర్‌కర్నూల్ డెస్క్ : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మండలం పెద్ద ముద్దునూరు పీహెచ్‌సీ దగ్గర తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 16 నెలల కరోనా రిస్క్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దాదాపుగా 18ఏండ్లుగా ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న కేవలం పారితోషకము ఇస్తూ ఆశాలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వమంటే ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. పక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో రూ.13వేల ఫిక్స్‌డ్ వేతన ఇస్తుంటే మరి తెలంగాణ ధనిక రాష్ట్రంలో ఎందుకు అమలు చేయరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేల చెల్లించాలని, లేదంటే ఈనెల 11న ఛలో హైదరాబాద్ నిర్వహించి, మహా ధర్నా నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ, శకుంతల, సువర్ణ, లక్ష్మి, నాగలక్ష్మి, వరలక్ష్మీ, మమతా, పద్మ, శివమ్మ, మానస, శశికళ, నిర్మల, అలివేలమ్మ, వరలక్ష్మి, నిర్మల, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు



తాడూర్ : మండలం పీహెచ్‌సీ దగ్గర మంగళవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఇన్‌ఛార్జీ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, ఆశా వర్కర్ల పద్మజ, సుజాత, ఇంద్ర, పుష్ప, కురువమ్మ అరుణ, నిర్మల, భాగ్యలక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని పాలెం పీహెచ్‌సీ దగ్గర తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ శశికళ, వరలక్ష్మి, జయమ్మ, పార్వతి, షమీం, నిర్మల, విజయ, నీల, అలివేలమ్మ, వరలక్ష్మి, నిర్మల, కృష్ణవేణి, భాగ్యమ్మ, అనురాధ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఆస్పత్రి దగ్గర తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.అశోక్, ఆశా వర్కర్స్ రాధా, ఉష, గంగ, అనిత, వెంకటేశ్వరమ్మ, కవిత, ఫాతిమా, హజీరా పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. మంగళవారం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, గౌరమ్మ, జ్యోతి, నిర్మల, మమత, వెంకటమ్మ, వరలక్ష్మి, మంజుల, సువర్ణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని జిల్లా ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రాన్ని మండల ఆశ వర్కర్లు అందజేశారు. కార్యక్రమంలో రాణి, దేవమ్మ, రేణుక ఉన్నారు.



ధన ప్రభావిత ప్రాంతాలను వెల్లడించండి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో ధన ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియావారి ఆదేశాల మేరకు.. కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా లో ఎన్నికల సందర్భంగా ధన ప్రభావితం అయ్యే ప్రాంతాలు జిల్లా లో ఎక్కడెక్కడ ఉన్నాయన్నా అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎన్నికలలో జిల్లా లో ఏ ఏ ప్రాంతాల్లో ఎక్కువగా డబ్బు, గోల్డ్, సిల్వర్, ఆభరణాలు, మద్యం వంటివి సరపరా చేయబడిన ప్రాంతాల వివరాలు అడిగి తెలుసు కున్నారు. 2014, 2018, 19, సవత్సారాలకు సంబంధించి ఏదైనా క్యాష్, లిక్కర్ సీజ్ చేసారా, చేస్తే ఏ ఏ లా కేషన్లలో చేశారు. ఎన్ని కేసులు నమౌదయ్యా యి. వాటికీ సంబంధించిన పూర్తి డేటా ఇవ్వాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఒక ఖాతా నుంచి చాలా సార్లు లావా దేవీలు జరిగి ఉన్నట్లయితే వాటికీ సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాల్సి ందిగా ఎల్ డీఎం ను ఆదేశించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీస్,ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సమీక్షిం చారు. ఈ సమావేశం లో ఎన్నికల నోడల్ పోలీస్ అధికారి అదనపు ఎస్పీ ఎస్. రవి , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, ఎల్ డీఎం అయ్యపు రెడ్డి, సీ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ ద్వారా నిత్యావర సరుకులను అందించాలి

• ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



గట్టు : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల సరుకులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో ఐద్వా ఆధ్వ ర్యంలో పర్యాటించారు .ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ పొద్దంతా పని చేసి చాలీచాలని కూలీ డబ్బులతో సామాన్య మధ్యతరగతి, పేద ప్రజలు పెరిగిన ధరలతో కనీసం రెండు పూటలా తినలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు రక్త హీన తతో బాధపడుతూ అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. మంచి నూనె, గోధుమలు, చింతపండు, ఉప్పు, పప్పులు తదితర 14 రకాల నిత్యావర వస్తువులను రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేయాలని కోరారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 10 కేజీ ల బియ్యం ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ కమిటీ సభ్యులు మరియమ్మ , తిములమ్మ, జయమ్మ , చెన్నమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



గట్టు : మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాల గట్టులో ప్రత్యేకాధికారి గుంటి గోపిలత ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించడానికి క్యాంపస్ ప్యూపిల్ లీడర్ కై రెండు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికలలో పది మంది అభ్యర్థులు భారతి, గాయత్రి, గీత, ఇందు, మహేశ్వరి, మణికుమారి, మరియమ్మ, నందిని, పవిత్ర,రాజేశ్వరి బరిలో నిలవగా.. మొత్తం 441 మంది ఓటర్లకు గాను 404 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద 91.6శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారిగా స్వప్న తెలిపారు.

మహిళలకు వైద్య పరీక్షలు



ఉండవల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మానవపాడులో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రిజ్వాన బేగం అన్నారు. మంగళవారం మండలంలోని 20 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు సూచనలు అందించారు. నోటి క్యాన్సరు పౌష్టికాహారం ఆరోగ్య సలహాలు అందించి ఐదు మంది మహిళలకు రక్త పరీక్షల కోసం జిల్లా కేంద్రానికి పంపించారు. ప్రత్యేకంగా మహిళలు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ చంద్రన్న , సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆవుల రమేష్ సన్మానించిన ప్రజాప్రతినిధులు

వనపర్తి : వనపర్తి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా నియమితులైన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత ఆవుల రమేష్ ను స్థానిక ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రమేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, పుట్టపాక మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యుగేందర్ రెడ్డి, గంధం జ్యోతి, టిఆర్ఎస్ నాయకులు ఉంగుళం తిరుమల్, రాము తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.



బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

ధరూర్ : కే.టీ దొడ్డి మండలంలోని సుల్తాన్‌పురం గ్రామంలో దాదాపు రూ.22 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కే.టి దొడ్డి మండల జెడ్పీటీసీ కేజీ రాజశేఖర్ , వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు , స్థానిక సర్పంచ్ రాజు, గుడికల్లు స్వాముల వారు గాజా హుసేన్ , పీరా స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాజా హుసేన్ స్వామి వారిని జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ , సర్పంచు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు దర్శించుకున్నారు.



గురువులు జీవితాన్నిస్తారు : జెడ్పీ చైర్‌పర్సన్

• ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్ని ఇస్తారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా జిల్లాలోని బాలభవన్ లో ఏర్పాటు చేసిన జిల్లా అద నపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్‌లతో కలిసి జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపికైన 49 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ఎంతో ఉందని, వారి వల్లనే మనం ఈ స్తానం లో ఉన్నామని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే..గురువులు జీవితాన్ని అందిస్తారని, అలాంటి గురు వుల పట్ల ప్రతి విద్యార్థి అంకితభావంతో మెలగాలని సూచించారు.ఈ అవకాశం ఇచ్చినందుకు గురువులకు నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంత పెద్ద ఉన్నత స్థానంలో ఉన్న తల్లిదండ్రుల తర్వాత గురువుకు ప్రాధాన్యత ఇస్తారని, గురువులు దైవంతో సమానమని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ మాట్లా డుతూ తల్లి తండ్రులు జన్మ నిస్తే భవిష్యత్‌ను ఇచ్చేది గురువులు అన్నారు. సమాజంలో గురువుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ప్రభుత్వం సౌకర్యాలు అందిస్తుంది కానీ పిల్లలకు విద్యా బోధనా చేయాల్సిన బాద్యత గురువులదే అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించిన నాడే పాఠశాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా విద్యాపరంగా ముందుకు దూసు కెళ్లాలని, ప్రతి ఉపాధ్యాయుడు తన పరిధిలో విద్యాబోధన గావించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈవో సిరాజుద్దీన్ ,గ్రంథా లయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సరోజమ్మ, సర్పంచ్ బండ్ల జ్యోతి, ఇందిర, ఎంఈ వో సురేష్, జీహెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గట్టు : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని చాగదోణ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు లక్ష మందితో సమా నమన్నారు. ఒక ఉపాధ్యాయుడితో ఎంతో మంది జీవితా లను మారుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అలంపూర్ మండల కేంద్రంలో ఎంఈఓ అశోక్ కుమార్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపిక చేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అలంపూర్ పట్టణంలోని ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయిని షాహిన్ బేగం, లింగనవాయి ఎస్జీటీ పీ. శ్రీనివాసులు, అలంపూర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని అన్నపూర్ణ,యాపలదేవపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యిని పీ.రేవతి, భీమవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యినీ ఎం.మహేశ్వరమ్మ, క్యాతూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యా యిని ఎస్ కె కృష్ణ వేణమ్మ అలంపూర్ జెడ్పీహెచ్ఎస్ న్యూ ప్లాట్స్ ఉపాధ్యాయుడు జీ. పద్మా నాబారెడ్డి, క్యాతూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు ఎండీ షరీఫ్, అలంపూర్ బాలికల పాఠశాలలో ఎండీ అనీష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురపాలిక సంఘం చైర్పర్సన్ మనోరమ వెంకటేష్, కౌన్సిలర్ ఏజీ సుదర్శన్ గౌడ్, రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయుడు వెంకట రామయ్య శెట్టి, ప్రధానోపా ధ్యా యులు బాలాజీ కృష్ణ కుమార్, హేమలత, మాజీ సర్పంచ్ జయరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండవల్లి : మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామ లీలావతి, బైరాపురం మద్దిలేటి, సుధాకర్ , జెడ్పీహెచ్ఎస్ సంధ్యారాణి, త్రాగటూరు రాణి, బైరాపురం సలీంలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు.మంగళవారం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్త మ ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. మె మెం టో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వారి సేవలను గుర్తించి అధికారులు ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ జయ ంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మం డల విద్యాధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలోని ప్రభుత్వ పాఠశా లలోని నిబంధన ప్రకారం ఎంపిక కార్యక్రమం నిర్వహి ంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..



అలంపూర్‌లో..

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ..

ఆర్టీసీ బస్సులను నడిపించాలి : పీడీఎస్‌యూ

గట్టు : విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమయానికి ఆర్టీసీ బస్సు నడిపించాలని పీడీఎస్ యూ విద్యార్థులు కోరారు. మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ మంజులకు పీడీఎస్‌యూ విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీ ఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి వందలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి జిల్లా కేంద్రానికి వస్తుం టారని, వాళ్లకు టైంకు ఆర్టీసీ బస్సులు గ్రామాలకు రాకపోవడంతో విద్యార్థులు సమయానికి పాఠశా లలు, కళాశాలలకు చేరుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టు మండలం నుంచి గొర్లఖాన్ దొడ్డి, ఆరగిద్ద, పెంచికలపాడు, మద్దెల బండ మీదుగా వస్తున్న బస్సును డీజిల్ కు డబ్బులు రావటం లేదని బస్సును రద్దు చేయడం సబాబు కాదని అన్నారు. బస్సును పున:ప్రారంభించాలని కో రారు. గతంలో ఆరగిద్ద గట్టు బస్సు ఏ విధంగా వస్తుందో ఆ విధంగానే ఏర్పాటు చేయాలని కోరారు. దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి పరిస్థితి, ఈ గ్రామాలకు విద్యార్థులకు సంఖ్యకు అనుకూలంగా బస్సులు నడపాలని కోరారు. డిపో మేనేజర్ స్పందిస్తూ బస్సును నడిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్‌యూ నాయకులు రాజేంద్ర, వీరస్వామి, నరేష్, నరసింహ, ఆంజనేయులు, కే విజయ్, వినోద్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

• రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి : భారత రాష్ట్ర సమితి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రేవల్లి మండలం వడ్డెగేరి నుండి, శ్రీరంగాపురం మండలం జానంపేట నుండి కాం గ్రెస్, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో మంగళవారం చేరారు. పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలకు మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ కు అండగా నిలవాలని ఆకాంక్షించారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. విద్య వైద్యం, వ్యవసాయం, విద్యుత్, ఉపాధి రంగాలపై దృష్టి సారించి ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. రాష్ట్రంలో సంపదను పెంచి ప్రజలకు పంచాలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మఒడి, ఆసరా ఫించన్లను అమలు చేయగలు గుతున్నామని మంత్రి చెప్పారు. వృద్ధులు, వితంతు వులు, వృత్తి, బీడి కార్మికులకు రూ.2016, నేత కార్మికు లకు రూ.3000, దివ్యాంగులకు రూ.4016 ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని మంత్రి చెప్పారు. వచ్చు ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఆశీ ర్వదించి అండగా నిలవాలని మరోసారి కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరి ప్రమోద్ రెడ్డి, రేవల్లి జడ్పీటీసీ భీమయ్య, జానంపేట సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ నాగమణి, బీఆర్ఎస్ నేతలు శివరాంరెడ్డి, పర్వతాలు, వేణు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరిన సోంపురం గ్రామస్తులు

• ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్



ధరూర్ : మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 50 మంది జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జెడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమంలో అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రాఘవేంద్ర రెడ్డి, పార్చర్ల రాముడు,పెద్ద అంజి, తిమ్మప్ప, మల్దకల్, సవారన్న, అంజి, పెద్ద నరిసింహులు, గుడిసె నర్సన్న, రాము, తిరుమలేష్, రాజేష్, అశోక్, విజయ్, నవీన్, మనోజ్, శీను తదితరులు ఉన్నారు.

తిమ్మప్పస్వామికి ప్రత్యేక పూజలు



మల్దకల్: మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వరస్వామీ దేవాలయాన్ని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు పట్వారి అరవిందరావు అర్చకులు మధుసూదనాచారి రవి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అర్చనలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్వారి దేవాలయ చరిత్రను అదనపు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయనను స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు గిరిజన రహదారులకు రూ.10.57 కోట్లు మంజూరు

• జీఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వనపర్తి : వనపర్తి జిల్లా, నియోజక వర్గంలోని ఐదు గిరిజన తండాలకు రహదారుల నిర్మాణం కోసం రూ. 10.57 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం ఆనందదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖిల్లా ఘణపురం మండలం అప్పారెడ్డిపల్లి నుంచి దేవరబండ తండాకు రూ.1.80 కోట్లతో మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే కర్నెతండా నుంచి మేడిబాయి తండాకు నాలుగు కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం మూడు కోట్లు విడుదల చేసిందన్నారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి తండాకు రూ.1.37 కోట్లతో 1.37 కిలోమీటర్ల రహదారినిర్మాణానికి రూ.1.37 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. చెరువు ముందరితండా నుండి పెద్దతండాకు 3 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2.40 కోట్లు విడుదల చేసిందన్నారు. పెబ్బేరు మండలం కంచిరావు పల్లితండాకు 4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయిం చిందన్నారు. గిరిజన తండాలకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి సత్యవతి రాథోడ్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయండి

- మండల అధ్యక్షులు తార కృష్ణ పిలుపు



ఊట్కూర్ : ఈ నెల 12న రవీంద్రభారతిలో జరిగే నాయీ బ్రాహ్మణ ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు తారా కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి పొర్ల వెంకటేష్, ఊట్కూర్ నగర అధ్యక్షులు వెంకటేష్, కోశాధికారి రమేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ నాయీ బ్రాహ్మ ణులకు సరైన న్యాయం జరగట్లేదని అన్నారు. ముఖ్యంగా మన వృత్తిని ఇతర కులాలు చేపట్టడం వలన మనలో జీవనోపాధి కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధి రామప్ప , రవి, నరేష్, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని పరిమళాపురంలో రాఘవేంద్ర స్వామి దేవాలయంలో రాఘవేంద్ర సేవా సమితి ఆధ్వర్యంలో సోడషబాహు లక్ష్మీ నరసింహ స్వామి ప్రతిష్టాపన శత మనోత్సవం పురస్కరించుకుని వారం రోజుల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎస్పీ ఎన్. వెంకటే శ్వర్లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అంత ప్రశాంతంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.

పేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం



నారాయణపేట టౌన్ : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మంజూరు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో 40 మంది విద్యార్థుల ప్రవేశానికి అనుమతి ఉందని, అందులో 37 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందారని, అందులో 21మంది అమ్మాయిలు, 16 మంది అబ్బాయిలు చేరినట్లు తెలిపారు. రెండేళ్ల ఈ కోర్సులో వ్యవసాయానికి సంబంధించిన సాంకేతిక విద్యను విద్యార్థులు అభ్యసిస్తారని అన్నారు. పంటల ఉత్పత్తి, నేలలు, చీడపీడలు, యాజమన్యం..విద్యార్థులు నేర్చుకోవటంతో పాటు, వ్యవసాయి రంగంలో అనుకూలమైన వ్యాపార నైపున్యాలను నేర్చుకుంటారని పేర్కొన్నారు. తద్వారా రైతులకు సరైన సలహాలు అందించడంతో పాటు, విద్యార్థులు కూడా వివిధ వృత్తులలో స్థిరపడటానికి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ డా. పద్మజ, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పరిమళకుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి,డా. జె.డి. సంత, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఇతర బోధనేతర సిబ్బంది,ప్రజాప్రతినిధులు మాజీ ఎస్ఎల్బిసి ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు దొడ్డి కథలప్ప (కార్తీక్) నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు చూపిన మార్గంలో పయనించాలి : ఎమ్మెల్యే

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నారాయణపేటటౌన్ : ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయుడు ఉన్నాడని , వారు చూపిన దారిలో పయనించాలని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయుడు ఉన్నాడని వారు చూపిన దారిలో పయనించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. సభ్యత , సంస్కారం నేర్పేది ఉపాధ్యాయులేనని, వారి సూచనలు, సలహాలు పాటించా లన్నారు. పిల్లలకు మోటివేషన్ చేయడం ముఖ్యమని అప్పుడే వారు విషయ పరిజ్ఞానం తెలుసుకుంటారని అన్నారు. నేను కూడా ఒకప్పుడు టీచర్‌ను అని ఎమ్మెల్యే తెలిపారు.తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులకే స్థానం ఉందని, అంత గొప్ప స్థానాన్ని అలంకరించిన ఉపాధ్యా యు లకు మనం సముచిత స్థానం కల్పించాలన్నారు. నారా యణపేట జిల్లాకు గురుకుల డిగ్రీ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించుకున్నామని అన్నారు. మెడికల్ కళాశాల మంజూరైందని త్వరలో ప్రారంభి ంచుకుందామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా అనేక పాఠశా లలను అభివృద్ధి చేసి విద్యాభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలను చదువులో ఆణిముత్యాలుగా తయారు చేసి అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు రమణారెడ్డి తదితరులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశం లో జెడ్పీ సీఈఓ జ్యోతి, డీ ఈ ఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహ రెడ్డి, డీ వై ఎస్ ఓ వెంకటేష్, మున్సిపల్ చైర్మన్, జెడ్పీటీసీలు సూర్యప్రకాష్ రెడ్డి, వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి రాజు, రెడ్ క్రాస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, సన్మాన గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయ బృందంకు పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, గౌ అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా లోని 53 మంది ఉత్తమ ఉపాధ్యాయలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి వినతి



ధన్వాడ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులరైజ్ అయ్యేవరకు మినిమం టైమ్స్ ఇవ్వాలని కోరారు. వారికి మద్దతుగా పీఆర్టీయూ తెలంగాణ మండల అధ్యక్షులు రవికుమార్, ప్రధానకార్యదర్శి రాష్ట్ర అసోసి యే షన్ అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్ , జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, బాల రాజ్ , సురేష్ , యూనస్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు, డేటాఎంట్రీ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మరాటి నారాయణ , జిల్లా గౌరవ అధ్యక్షులు వెంక ట్రాములు,గోవిందమ్మ,నారాయణచారి, సలీం పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం..



మాగనూర్: మాగనూరు మండలం నేరడగం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో బోధిస్తున్న వీ.పావని, నారాయణపేటజిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ ఆఫీస్ ఆవరణలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్ర మంలో భాగంగా జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ , నారాయ ణపేట జిల్లా స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకుంది.ఈ కార్యక్రమంలో వివిధ మండలా జెడ్పీటీసీలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్లు, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు ప్రోత్సాహం

- మైనారిటీలకు ఆర్థిక సహాయం
- రోడ్డు వెడల్పు బాధితులకు ఇండ్ల పత్రాల పంపిణీ
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రోత్సాహం అందించి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నదని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీ బందు, దళిత బంధు, మైనారిటీల అభివృద్ధికి సహాయం, కులవృత్తులకు ప్రోత్సాహం కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్ర సంపదను పెంచి సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు పంచుతున్నారని అన్నారు.40 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం దేశ సంపదను పెంచకుండా స్వాములు కుంభకోణాలు చేసి జై లలో నలుగు తున్నారని అన్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో 16 మంది కోర్టులో కేసు వేశారని,వారందరికీ ఇండ్ల పత్రాలను అందజేసేనున్నామని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద వార్డు సభ్యులందరూ వార్డుల్లో పర్యటించి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. మండలం మొత్తం 750 మంది మైనార్టీలు ఆర్థిక సహాయానికి ఆన్లైన్లో అప్లికేషన్లు చేసుకోగా 26 మందికి మొదటి విడతగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ సలీం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, కౌన్సిలర్లు బాలేష్ ,మాస్టర్ శ్రీనివాస్ జనార్ధన్ ,బందప్ప, తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో .. కేసులు పరిష్కరించుకోవాలి

- ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి



వనపర్తి : జాతీయ లోకాదాలతో కేసులను పరిష్కరించుకోవాలని ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈనెల వచ్చే శనివారం (09.09.2023) రోజున వనపర్తి జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని, కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్ల మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు.జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. ఈ రాజీ కేసులు వనపర్తి , ఆత్మకూర్ కోర్ట్ ఆవరణలో ఈ నెల శనివారం 09.09.2023 రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి



ఊట్కూర్ : ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన ఊట్కూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కు వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితో షికంను రూ. 18000 పెంచి ఫిక్స్ వేతనం తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. అదనపు పనులు ఆశావర్కర్లతో చేయించుకోరాదని అన్నారు.పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలన్నారు . పని భారం తగ్గించి జాబ్ చాట్ ను విడుదల చేయాలని కోరారు. పీఆర్సీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని అన్నారు . క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ప్రసూతి సెలవుల పై సర్కులర్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ , తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు శంకర, ఆశా వర్కర్లు శివమ్మ , బాలమణి , రేణుక , మోబిన్, నరసమ్మ , లక్ష్మి , రాధా, శరణమ్మ , సురేఖ, శంకరమ్మ , పుష్ప , తిమ్మమ్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రూ . 18వేల వేతనం చెల్లించాలి

నారాయణపేటటౌన్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నారాయణపేట మండలం కోటకొండ పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్ల కార్యదర్శి బాల్‌రామ్ మద్దతు తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని, నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏ సర్వే చేయించాలన్న ఆశాకార్యకర్తలతో చేయిస్తుందని, సమయపాలన లేకుండా ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పారితోషకం పేరుతో పనిభారం మోపుతూ ఆశా వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ పీఆర్సీ, ఎండీఎ, లెప్రసీ, ట్రేనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. ఆశా కార్యకర్తలపై అధికారుల వేధింపులు ఆపాలని అన్నారు. పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ.25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ నందిని కి సమర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు బలమని, రాధిక, అంజమ్మ, సావిత్రమ్మ, నర్సమ్మ, జ్యోతి, బాల్ నర్సమ్మ, శాంతిలతో పాటు 50 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



సీపీ(ఐ)ఎం మండల కమిటీ సమావేశం



కోడేరు : స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం సీపీ(ఐ)ఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు పారదర్శకంగా గ్రామపంచాయతీ గ్రామసభ తీర్మానాల ద్వారా ఎంపిక చేసి నిజమైన లబ్ధిదారులనుగుర్తించాలన్నారు. ప్రభుత్వాలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గ్రామపంచాయతీ కార్యాలయాల దగ్గర నోటీస్ బోర్డులో అతికించాలని అన్నారు. గృహలక్ష్మి పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు , రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి గృహ నిర్మాణం జరిగేటట్టు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పీ. నరసింహ, మండల కమిటీ సభ్యులు ఎండీ మాలిక్, రమేష్, వెంకటమ్మ, ఈశ్వర్, పీ రవి, శాఖ కార్యదర్శి ఎం వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ - కల్వకుర్తి

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ పారితోషకం లేని ఇతర పనులను ఆశా వర్కర్లతో చేయిస్తూ వారికి ఈ పని ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు.. ప్రతి నెల రెండు లేదా మూడవ తేదీలో పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని గతంలో ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రఫీక , సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

సీజన్ వ్యాధులపై అవగాహన

పెద్దకొత్తపల్లి : వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంకు , ఎంఎల్ హెచ్పిఎస్ లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోహిత్ , డాక్టర్ జీ.వి శ్రీనివాస్‌లు అవగాహన కల్పించారు. ప్రజలు రోగాల బారన పడకుండా తీసుకునే జాగ్రత్తలను, సూచనలను, సలహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాలాజీ సింగ్, ఏఎన్ఎంలు, ఆశాలు, ఎం ఎల్ హెచ్‌పీఎస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రోత్సాహం ఉంటే ఉన్నత శిఖరాల అధిరోహణ

- బీసీ అభివృద్ధి జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

ప్రోత్సాహం ఉంటే పేద విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితాభావంతో పనిచేయాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రోత్సహించాలని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చుపని అన్నారు. ప్రోత్సహించే వారు ఉంటే పేద విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు అంతకు ముందు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులకు మెనూ ప్రాకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. వసతి గృహంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీమతి ఎం. జీవిత సూర్యనారాయణ రెడ్డి నాలుగో తరగతిసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.